08ATP27_08ATP27.qxd 01-12-2025 PM 11:07 Page 1



## ఫ్లోరోసిస్ పట్ల అవగాహన

గుత్తి, డిసెంబర్ 1 ప్రభాతవార్త


వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నేటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ ఫ్లోరోసిస్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నారాయణస్వామి, జిల్లా మేనేజర్ ఆంజనేయులు పేర్కొన్నారు. సోమవారం బేతాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వన్నెదొడ్డి, కరిడికొండ గ్రామాలలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వ్యాధి లక్షణాల గురించి అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో వెళ్లి విటమిన్ మాత్రలను పంపిణీ చేయాలని, ఆహారం అలవాట్ల పట్ల అవగాహన కల్పించాలన్నారు, అదేవిధంగా నీటి నమూనాల సేకరించి అవసరమున్న వారికి పునరావాస పరికరాలను పంపిణీ చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో శ్రీరాములు, కిషోర్, ఆంజనేయులు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## క్రీడాకారిణికి ఆర్థిక సహాయం

గుత్తి, డిసెంబర్ 1 ప్రభాతవార్త


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న క్రీడాకారిణి మంజులయాదవ్ జాతీయస్థాయిలో పాల్గొనిందుకై సోమవారం సామాజిక కార్యకర్త పవన్‌కుమార్‌యాదవ్ ఆర్థిక సహాయం చేశారు. ఆమె ఖురాస్ పోటీలలో రాష్ట్రస్థాయిలో బంగారు పతకాన్ని సాధించి ఉత్తరప్రదేశ్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ప్రాతినిథ్యం వహించనుంది. తన వంతు కర్తవ్యంగా ప్రోత్సహించేందుకు నగదు బహుమతిని అందజేసినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుంకన్న, పిడి శ్యామల, డాక్టర్ ఎస్.మాధవరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శభాష్ శ్రీధర్...దళిత విద్యార్థికి నిమ్మల శ్రీధర్ సాయం

**-తలసేమియాతో బాధపడుతున్న బిజెపి నేత కుమారునికి రూ.15 వేల ఆర్థిక సాయం**

గోరంట్ల, డిసెంబర్ 1 ప్రభాతవార్త


ఆర్థిక సాయం అందజేస్తున్న నిమ్మల శ్రీధర్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎంతో సమన్వయంతో సక్సెస్‌గా పాలన సాగుతోందని అదే ఆదర్శంగా కూటమి ప్రభుత్వంలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు వచ్చినా అదే సమన్వయంతో ఒక బిజెపి నాయకుని కుమారునికి ఆరోగ్య సమస్యలు వస్తే మీకు మేము సైతం ఉన్నామంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు, సమాజ సేవకులు నిమ్మల శ్రీధర్ తమ వంతు బాధ్యతగా ఆ విద్యార్థి వైద్యానికి ఆర్థిక సాయం అందజేసి ఆదర్శంగా నిలిచి పట్టణ ప్రజల మన్ననలు పొందుతున్నాడు నిమ్మల శ్రీధర్. వివరాల్లోకెళితే పట్టణంలోని 1వవార్డు పరిధిలో గల హరిజనవాడకు చెందిన దళిత బిజెపి నేత, ప్రభుత్వ హైస్కూల్ కమిటీ చైర్మన్ రామాంజనేయులు కుమారుడు గత కొంతకాలంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. సమాచారం తెలుసుకున్న టిడిపి నేత నిమ్మల శ్రీధర్ తన వంతు బాధ్యతగా స్పందించి బాధిత విద్యార్థి తండ్రి రామాంజనేయులును పిలిపించి పట్టణంలోని తన నివాసంలో సోమవారం ఉదయం వైద్య ఖర్చుల నిమిత్తం 15 వేల రూపాయల ఆర్థికసాయాన్ని బాధిత విద్యార్థి తండ్రి రామాంజనేయులుకు అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నేత రామాంజనేయులు స్పందిస్తూ ఇరువురు ఒకే పార్టీలో లేకపోయినప్పటికీ కూటమి ప్రభుత్వం పాలన తరహాలో ఒక టిడిపి నేతగా మా కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు రావడం అభినందనీయమని తప్పక రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చౌడేశ్వరికాలనీ పవన్‌కుమార్, బూత్ కన్వీనర్ మునిస్వామి, మైలారి ఈశ్వర, కమ్మవారిపల్లి వెంకటేష్, కురుబ మహేంద్ర, పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సందర్శించిన డిఈ

గుంతకల్లు, డిసెంబర్ 1 ప్రభాతవార్త


సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న డి.ఈ పద్మనాభపిళ్ళై

మండల పరిధిలోని కసాపురం గ్రామంలో ఉన్న 33 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.పద్మనాభపిళ్ళై సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆపరేటర్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులు ఫోన్లు చేసిన వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. ఆయన వెంట ఏడిఈ నాగేంద్ర, ఏఈ అబ్దుల్‌మన్నన్ ఉన్నారు.

## కర్ణాటక అక్రమ మద్యం ధ్వంసం

డి.హిరెహాళ్ డిసెంబరు 1 ప్రభాతవార్త


కర్ణాటక అక్రమ మధ్యను ధ్వంసం చేస్తున్న పోలీసులు

పట్టుబడ్డ కర్ణాటక అక్రమ మద్యం ను జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ రామ్మోహన్ రెడ్డి సమక్షంలో సోమవారం ధ్వంసం చేసినట్లు ఎస్.ఐ. గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. డి.హిరెహాళ్ మండల పరిధిలో వివిధ ప్రాంతాల్లో పట్టుబడ్డ రూ.44400లు విలువచేసే కర్ణాటక అక్రమ ముద్యమును ధ్వంసం చేయడం జరిగిందని ఎస్ఐ చెప్పారు. కం కర్ణాటక అక్రమ మద్యం టెట్రా పాకెట్లను రోడ్డుపై వేసి ధ్వంసం చేయడం జరిగిందని ఎస్.ఐ. తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో టిడిపి జెండా ఎగరాలి

రొళ్ల డిసెంబర్1 ప్రభాత వార్త:


సమావేశంలో మాట్లాడుతున్న కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రమీల

రాబోయే ఎన్నికల్లో మరోసారి టిడిపికి అవకాశం ఇచ్చేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకొని వచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ అబ్జర్వర్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రమీల, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ స్థానిక టిడిపి నేతలకు సూచించారు. సోమవారం మండలంలోని స్థానిక రైతు సహకార కేంద్రంలో స్థానిక టిడిపి నేతలతో రాష్ట్ర డైరెక్టర్లు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలకు రాబోయే ఎన్నికల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు విధి విధానాలను తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో టిడిపి జెండాను ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి,సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి,మండల కన్వీనర్ ఈరన్న, ఏపీ ఐఐసి డైరెక్టర్ రామకృష్ణ,మీసేవ వెంకటేష్, భరత్ , ఆనంద్, నాగేంద్ర, కృష్ణమూర్తి తదితర స్థానిక టిడిపి నేతలు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**-పట్టణంలో ర్యాలీతో పాటు కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించిన ప్రిన్సిపాల్**

గోరంట్ల, డిసెంబర్ 1 ప్రభాతవార్త



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

స్థానిక శ్రీకృష్ణదేవరాయ జూనియర్ కళాశాల మరియు ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాలలు సంయుక్తంగా కళాశాలల ప్రిన్సిపాల్స్ విజయలక్ష్మి, భక్తవత్సలంల అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ పిఒలు ఆజాద్, బాలమోహన్‌ల ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ ఎయిడ్స్ నివారణా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వక్తలు ప్రసంగిస్తూ 1988 నుండి డిసెంబర్ 1న గత 37 సంవత్సరాలుగా అంతర్జాతీయ ఎయిడ్స్ నివారణ దినోత్సవంలో భాగంగా అవగాహన సదస్సులు స్వచ్ఛంద సంస్థలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో విశ్వవిద్యాలయాల్లో నిర్వహిస్తున్నార న్నారు. ఎయిడ్స్‌కు మందు లేదని నివారణ ఒక్కటే మార్గమని ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని, వ్యాధిని ద్వేషించాలని రోగిని కాదని ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల దయతో ఉండాలని తెలియజేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య సూత్రాలు పాటించాలని, పౌష్టిక ఆహారాన్ని తీసుకుని వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలని తెలియజేశారు. అనంతరం కళాశాల నుండి కూడలి వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఎయిడ్స్ అంటువ్యాధి కాదు...రోగులకు సానుభూతితో సహాయం చేద్దాం

**-పాలసముద్రం కేంద్రీయ విద్యాలయంలో... ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు**

గోరంట్ల, డిసెంబర్ 1 ప్రభాతవార్త


అవగాహన కార్యక్రమాల్లో సిబ్బంది, విద్యార్థులు

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పాలసముద్రం కేంద్రీయ విద్యాలయం విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు సోమవారం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నాటకం ప్రదర్శించి ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడం వల్ల ఎయిడ్స్ ఎలా వ్యాపిస్తుందో చూపిస్తూ, సరైన సమాచారం మరియు జాగ్రత్తలు ఎంత ముఖ్యమో వివరించారు. ఎయిడ్స్ బారిన పడ్డవారి పట్ల సానుభూతి చూపించాలని, వారిని సమాజం నుండి దూరం చేయకూడదని విద్యార్థులు నాటకంలో ప్రదర్శించారు. ఎయిడ్స్ సోకిన వారితో కలిసి తినడం, ఆడటం, చదవడం వల్ల వ్యాపించదని అది కేవలం రక్తం ద్వారా మాత్రమే వ్యాపిస్తుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు అవగాహన ర్యాలీ నిర్వహించి ఎయిడ్స్ కారణాలు, నివారణ పద్ధతులు మరియు బాధితుల పట్ల సమానత్వం వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం పెంచారు. పాలసముద్రం ప్రధానోపాధ్యాయులు బి. కృష్ణారావు విద్యార్థులతో మాట్లాడి ఎయిడ్స్ నివారణకు అవగాహన ఎంత ముఖ్యమో వివరించారు. సరైన సమాచారం సమాజంలో వ్యాపించేందుకు విద్యార్థులు ముందుండాలని ఆయన సూచించారు. ఇలా ఉప యోగకరమైన కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల సిబ్బందిని మరియు విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో అవగాహన పెరిగి, "లేట్ కమ్యూనిటీస్ లీడ్" అనే ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందేశాన్ని సమర్థంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## పెంచలయ్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి


కార్యక్రమంలో మాట్లాడుతున్న బి.శ్రీనివాసులు

గుంతకల్లు, డిసెంబర్ 1 ప్రభాతవార్త

సిపిఎం నేత పెంచలయ్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు అన్నారు. హత్యను ఖండిస్తూ సోమవారం ఆర్టీసి బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలోని ఆర్డీటి కాలనీలో గంజాయి అమ్మకం దారులు పెంచలయ్యను దారుణంగా హత్య చేశారన్నారు. రాష్ట్రంలో గంజాయి, బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తుండటంతో శాంతిభద్రలకు తీవ్ర విఘాతం కలుగుతోందన్నారు. గంజాయి అరి కట్టడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, నాగరాజు, చంద్ర, రామునాయక్, అబ్దుల్లా పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరుకున్న వంతెనను పునఃనిర్మించండి

**-పీజీఆర్ఎస్‌లో విన్నవించిన ఎంపీటీసీ సభ్యుడు జి.వన్నూరుసాబ్**

ఉరవకొండ, డిసెంబరు 1 ప్రభాతవార్త


జిల్లా కేంద్రంలో జరిగిన పీజీఆర్ఎస్‌లో అధికారులకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామం దాటిన తరువాత శిథిలావస్థకు చేరిన వంతెన ప్రమాదకరంగా ఉందని వెంటనే వంతెనను పునఃనిర్మించాలని ఉరవకొండ పట్టణానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు జి.వన్నూరుసాబ్ కోరారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఈ మేరకు జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ జి.వన్నూరుసాబ్ మాట్లాడుతూ ఉరవకొండ నుండి ఉరవకొండ, పాల్తూరు, బొమ్మనహాల్ మండలంలోని కలవలతిప్ప, గోవిందవాడ, దర్గాహొన్నూరు మీదుగా రాకపోకలు సాగించే వారు బిక్కుబిక్కు మంటూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని రాకపోకలు సాగించాల్సి వస్తోందన్నారు. వంతెన శిథిలావస్థకు చేరుకోవడంతో ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీసును సైతం నిలిపివేశారని వివరించారు. వెంటనే స్పందించి వంతెన పునః నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని విన్నవించారు.

## విద్యావేత్త డి.ఎర్రిస్వామి భౌతికకాయాన్ని సందర్శించిన మంత్రి పయ్యావుల కేశవ్

**-పూలమాలవేసి నివాళి, కుటుంబ సభ్యుల పరామర్శ**

ఉరవకొండ, డిసెంబరు 1 ప్రభాతవార్త


విద్యావేత్త డి.ఎర్రిస్వామి భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

అనారోగ్యంతో కన్నుమూసిన పట్టణానికి చెందిన విద్యావేత్త, సామాజిక సేవకులు డి.ఎర్రిస్వామి భౌతిక కాయాన్ని సోమవారం ఉదయం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సందర్శించారు. ఉదయం పాతపేటలో గత ఆయన స్వగృహానికి వెళ్లి భౌతిక కాయంపై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సమాజ శ్రేయస్సు కోసం వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న డి.ఎర్రిస్వామి మరణం తీరని లోటని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం అనారోగ్యంతో మరణించిన పద్మశాలి సంఘం నాయకులు, భక్తమార్కండేయస్వామి ఆలయ కమిటీ చైర్మెన్ పెనుగొండ్ల వెంకటేశ్వర్లు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


పద్మశాలి సంఘం నాయకులు పెనుగొండ్ల వెంకటేశ్వర్లు భౌతిక కాయంవద్ద నివాళులర్పిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

## స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ సాధించాలి


బూత్ కన్వీనర్లతో పరిశీలకులు, కన్వీనర్

డి.హిరెహాళ్ డిసెంబరు 1 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ తో సర్పంచి అభ్యర్థులను గెలిపించాలని బూత్ పరిశీలకులు కృష్ణయ్య బూత్ కన్వీనర్లకు పిలుపునిచ్చారు. సోమవారం డి.హిరెహాళ్ మండలంలో ఆయన మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి, మండల బూత్ క్లస్టర్ ఇంచార్జ్ లతో కలిసి నాలుగు బూతులను సందర్శించి కన్వీనర్లు, తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రణాళిక రచించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ మండల పరిధిలోని 16, 23, 27, 31 ఈ నాలుగు బూత్ ల కన్వీనర్లకు, గ్రామ కమిటీ అధ్యక్షులకు, తెదేపా నాయకులకు మెజారిటీ సాధించే విషయమై సలహాలు, సూచనలు చేస్తూ మెజారిటీ సాధించేందుకు అవసరమైన ప్రణాళికలు తయారు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెదేపా నాయకులు శ్రీరాములు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామాంజనేయులు, మాజీ ఎంపీటీసీ వెంకటేశులు, నాగలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాసులు, తెలుగు యువత అధ్యక్షుడు గోవిందు, తిమ్మాపురం బొజ్జ, వాసుగుడ్డం వన్నూరు స్వామి, పులుకుర్తి ముంజు, గూలెప్ప, గుడసలపల్లి బ్రహ్మానంద రెడ్డి, మల్లికేతి మర్రిస్వామి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమం,అభివృద్ధి జోడెద్దుల్లా కూటమి పాలన

రొళ్ల డిసెంబర్1 ప్రభాత వార్త:


పెన్షన్ పంపిణీ చేస్తున్న స్థానిక కూటమినేతలు

ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఒకటో తేదీన సంక్షేమం,అభివృద్ధి జోడెద్దుల్లా పింఛన్లు పంపిణీ చేసి సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని రొళ్ల మండల తెదేపా శ్రేణులు కొనియాడారు. సోమవారం మండల వ్యాప్తంగా స్థానిక నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా పండగ వాతావరణం మధ్య సామాజిక పింఛన్లు పంపిణీ చేశారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో సంక్షేమం,అభివృద్ధి జోడెద్దుల్లా సాగిపోతాయని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు వాలంటీర్లు లేరనే వంకతో ఇంటింటికీ పింఛను ఇవ్వకుండా వృద్ధుల ప్రాణాలు పోవడానికి జగన్ కారకులయ్యారనీ ఆరోపించారు. వాలంటీర్లు లేకుంటే ఇంటింటికీ పింఛన్లు ఇవ్వలేనని చెప్పిన అసమర్ధుడు జగన్‌ఖి అని టిడిపి శ్రేణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి,సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి,మండల కన్వీనర్ ఈరన్న, కుంచి ట్టిగా వక్కలిగా సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప, మండల యూనిట్ ఇన్చార్జ్ మీసేవ వెంకటేష్, భరత్, తదితరులు స్థానిక టిడిపి శ్రేణులు ఆయా పంచాయతీ సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్ పంపిణీ చేశారు.

## బోయ ఆనంద్ మృతి పై సమగ్ర విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయండి

**జిల్లా ఎస్పీ జగదీష్ ను కోరిన వాల్మీకి ఉద్యోగుల సంఘం నాయకులు**

కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 1 ప్రభాతవార్త


జిల్లా ఎస్పి ని కలసిన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న నాయకులు

కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మానముద్రం మండలం యన కల్లు గ్రామానికి చెందిన బోయ ఆనంద్ మృతి పై అనేక అనుమానాలు ఉన్నాయని కారణమైన వారిని గుర్తించడానికి సమగ్ర విచారణ జరిపించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వాల్మీకి ఉద్యోగుల సంఘం నాయకులతో కలిసి మృతుని బంధువులు జిల్లా ఎస్పీ జగదీష్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఖచ్చితంగా నిజా నిజాలు తెలుసుకొని కారకులను శిక్షిస్తాము అని తెలిపారు.ఒక ప్రత్యేక అధికారి వద్దకు పంపి బాధితుల తరఫున సంఘటన వివరాలను తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో వాల్మీకి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగాధర్,రాష్ట్ర నాయకులు రమణ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుధాకర్ నారాయణ స్వామి,ఆంధ్రప్రదేశ్ బోయ వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు మాధవయ్య నాయకులు కేశవ్,క్రాంతి తదితరులు పాల్గొన్నారు

## ఉరవకొండలో వైభవంగా షిరిడి సాయిబాబా గ్రామోత్సవం

**-పాల్గొని స్వామివారికి దర్శించుకున్న మంత్రి పయ్యావుల కేశవ్**

ఉరవకొండ, డిసెంబరు 1 ప్రభాతవార్త


షిర్డి సాయిబాబా గ్రామోత్సవంలో పాల్గొన్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ పట్టణంలో సోమవారం రాత్రి షిరిడి సాయి బాబా గ్రామోత్సం వైభవంగా జరుగగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొని స్వామివారికి దర్శించుకున్నారు. సాయంత్రం స్థానిక బాబా ఆలయం వద్ద నుండి ప్రత్యేకంగా అలంకరించిన బంగారువర్ణ అశ్వవాహన రథంలో బాబా ఉత్సవమూర్తిని కొలువుదీర్చి బాబా మాలదారులు పట్టణ వీధుల్లో మేళతాళాలు డప్పువాయిద్యాల నడుమ బాణాసంచా పేల్చుతూ గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామోత్సంలో బాబాను కీర్తిస్తూ మాలదారులు, భక్తులు చేసిన నృత్యాలు, భజనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వందలాది మంది మాలదారులు, భక్తులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ 10వ తరగతి మోడల్ పరీక్ష పత్రాలు ఆవిష్కరించిన మంత్రి

**-యూటీఎఫ్ చొరవను అభినందించిన మంత్రి పయ్యావుల కేశవ్**



యూటీఎఫ్ 10వ తరగతి మోడల్ పరీక్ష పత్రాలను అవిష్కరిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, డిసెంబరు 1 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఏపీ యూటీఎఫ్) రూపొందించిన 10వ తరగతి మోడల్ పరీక్ష పత్రాలను రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోమవారం ఆవిష్కరించారు. పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంవద్ద మంత్రి యూటీఎఫ్ నాయకులతో కలిసి పరీక్షా పత్రాలను అవిష్కరించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా యూటీఎఫ్ 10వ తరగతి మోడల్ పరీక్షా పత్రాలను రూపొందిస్తూ వస్తోందని, మోడల్ పత్రాల నుంచి ప్రతి ఏడాది దాదాపు 70 నుంచి 80శాతం ప్రశ్నలు ప్రధాన పరీక్షల్లో వస్తున్నాయని మంత్రికు వివరించారు. ఈక్రమంలోనే మంత్రి పయ్యావుల కేశవ్ స్పందిస్తూ తాము చదువుకొంటున్న రోజుల్లో ఇలాంటివి అందుబాటులో ఉండేవి కాదని ఉపాధ్యాయులు మోడల్ పరీక్ష పత్రాలు తయారు చేయడం బాగుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఆర్.రామప్పచౌదరి, జిల్లా కార్యదర్శులు కె.శేఖర్, బి.సంజీవకుమార్, రాజశేఖర్, ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాల బాధ్యులు శ్రీనివాసులు, ఉమాపతి, రఘు, లక్ష్మీనారాయణ, ప్రసన్నకుమార్, బండయ్య, నాగరాజు, జయరాములు, శ్రీనివాసగుప్త, చంద్రమోహన్, వేణు, శ్రీధర్, మోహన్, శివ, సంతోష్, మధుబాబు, మైలార్‌లింగ, శ్రీనివాసులు, ఇస్లాంభాష తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఆఫీస్ టేబుల్, విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ

**-పూర్వ విద్యార్థి, ఉపాధ్యాయుడు మీనుగ ఓబుళపతి ఔదార్యం**

ఉరవకొండ, డిసెంబరు 1 ప్రభాతవార్త


పాఠశాలకు టేబుల్, స్టడీ మెటీరియల్ అందిస్తున్న ఉపాధ్యాయుడు మీనుగ ఓబుళపతి

ఉరవకొండ పట్టణానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు మీనుగ ఓబుళపతి తాను చదువుకున్న స్థానిక ఎంపీపీఎస్ ఆదీఆంధ్ర పాఠశాలకు సోమవారం ఆఫీస్ టేబుల్, పాఠశాలలోని 69 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. తాను చదువుకున్న పాఠశాలకు చేతనైనంత తోడ్పాటునందించాలన్న ఉద్దేశంతో ఆయన తన తండ్రి మీనుగ తిప్పన్న జ్ఞాపకార్థం పాఠశాలకు వాటిని అందించారు. ఈ సందర్భంగా ఓబుళపతికు హెచ్ఎం, ఇతర ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులురాలు పద్మావతి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అవగాహనతో ఎయిడ్స్ నిర్మూలన సాధ్యం

గుంతకల్లు, డిసెంబర్ 1 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సురేష్‌బాబు

అవగాహనతో ఎయిడ్స్ నిర్మూలన సాధ్యమని వక్తలు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని శ్రీశంకరా నందగిరిస్వామి డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రేగుల సురేష్ బాబు మాట్లాడుతూ ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. ఎయిడ్స్ పట్ల ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, లైంగిక చర్యల కారణంగా సోకుతుందన్నారు. అంతకుముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు శివయ్య, నాగార్జున, ఆధ్యాపకులు వెంకటసుబ్బమ్మ, సువర్ణదేవి, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తి కోర్టుకు హాజరు

**-రూ.10వేలు జరిమానా విధించిన మేజిస్ట్రేట్**

ఉరవకొండ, డిసెంబరు 1 ప్రభాతవార్త

మద్యం తాగి వాహనాలు నడుపకుండా చేపడుతున్న చర్యల్లో భాగంగా సోమవారం ఉరవకొండ యుపీఎస్ పోలీసులు పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. పై అధికారుల ఆదేశాల మేరకు యుపీఎస్ సీఐ బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు సిబ్బందితో కలిసి సాయంత్రం ప్రధాన రహదారుల్లో తనిఖీలు నిర్వహించగా మద్యం తాగి వాహనం నడుపుతున్న వ్యక్తి పట్టుబడగా అతనిపై కేసు నమోదు చేశారు. అనంతరం చార్జ్‌షీట్‌తోపాటు స్థానిక కోర్టులో నిందితుడిని హాజరు పర్చగా మేజిస్ట్రేట్ 10వేల రూపాయలు జరిమానా విధించినట్లు సీఐ, ఎస్ఐ వివరించారు.

06ATP27_06ATP27.qxd 01-12-2025 PM 11:03 Page 1



# కూటమి నాయకులపై ఆరోపణలు చేస్తే సహించం

**పత్రికను అడ్డంపెట్టుకుని అధికారులను బ్లాక్ మెయిల్ చేయడం తగదు**

**విలేఖరుల సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రదానకార్యదర్శి చిలకం**

ధర్మవరంటౌన్, డిసెంబరు 1 ప్రభాతవార్త

కూటమి నాయకులపై అసత్య ఆరోపణలు చేయాలని చూస్తే సహించేదిలేదని వైసీపీ నాయకులకు, వారి తోకపత్రికపై జనసేన రాష్ట్రప్రధానకార్యదర్శిచిలకం మధుసూదన్రెడ్డి తీవ్రస్థాయిలోధ్వజమెత్తారు. సోమవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో చిలకం మధుసూదన్రెడ్డి మాట్లాడుతూ... జగన్ రెడ్డి మీడియా గ్రామాల్లో కక్షలు కార్పణ్యాలు రేపుతూ చిచ్చుపెడుతున్నారని మండిపడ్డారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని, గ్రామాల్లో చిచ్చులుపెట్టి ఉనికిని కాపాడుకునేందుకు వైసీపీ తీవ్ర ప్రయత్నాలు చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం లో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆద్వర్యంలో రాష్ట్రం అభివృ ద్ధి చెందుతుందని, సంక్షేమపథకాలు అందుతున్నాయని దీంతో మంచి పేరు వస్తోందని ఎలాగైనా ప్రజల్లో ప్రభుత్వం అబాసులుపాలు చేయాలని పత్రికనుఅడ్డుపెట్టుకుని వైసీపీ కుటి ప్రయత్నాలు చేస్తోందన్నారు. సోషల్ మీడియాలో వైసీపీకి చెందిన సైకోలను పెట్టుకుని అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. గ తఐదేళ్లలో తప్పుడు కేసులను మా కార్యకర్తలపై బనాయించారన్నారు.మండల పరిదిలోని రేగాటిపల్లి పంచాయతీలోని ముచ్చురామి గ్రామంలో మామిడిచెట్లు ఎవరో కొట్టివేస్తే అనవసరంగా జనసేన కార్యకర్తలపై నిందలు వేసి ఆరోపణలు చేయడం దారుణమన్నారు. నియోజకవర్గంలో ఏమిజరిగినా అనవసరంగా మంత్రిసత్యకుమార్ పై విమర్శలు గుప్పించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైన అవాస్తవాలు రాస్తే పద్ధతికాదని హెచ్చరించారు.

# గృహ నిర్మాణం జియో ట్యాగ్ గడువు తేది పొడిగింపు

అగళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ప్రభుత్వం పేదలకు మండలానికి 2806 ఇల్లను లను మంజూరు చేసింది. ఇల్లు మంజూరైన లబ్ధిదారులు జియో ట్యాగింగ్ చేయించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది జియో టాకింగ్ను చేయించుకొని వారు ఎక్కువమంది ఉండడంతో ఈనెల 14వ తేదీ వరకు పొడిగించడం జరిగినది ఈ అవకాశాన్ని ఇల్లు మంజూరైన లబ్ధిదారులు సద్వినియోగపరుచుకోవాలని హౌసింగ్ డిపార్ట్మెంట్ రాజు ఇతరులు తెలిపారు ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం కింద గృహ నిర్మాణం కోసం అప్లై చేసినవాళ్లు మరియు చేయని వాళ్ళు ..14/12/2025.. మీ సచివాలయంలో అప్లై చేసుకోవలసిందిగా మనవి అలాగే మీ పంచాయతీ సచివాలయం హౌసింగ్ ఇంజనీరింగ్ సిబ్బంది దగ్గర మీ గృహ నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన మీ స్థలంలో జియో ట్యాగింగ్ చేపించుకోవాలి అలాగే 2014 నుంచి 2019 లో మంజూరు చేసినటువంటి ఇళ్లకు కూడా జియో ట్యాగింగ్ చేసుకోవాలి అలాగే క్యాస్ట్ ఇన్కమ్ పొజిషన్ సర్టిఫికెట్ జాబ్ కార్డ్ తీసుకోవాలి.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయండి

**టిడిపి పార్టీ అబ్జర్వర్ బేవినహళ్లి ఆనంద్**



మాట్లాడుతున్న పార్టీ అబ్జర్వర్ దృశ్యం

అమరాపురం డిసెంబర్ 1(ప్రభాత వార్త

మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం టిడిపి ముఖ్య నాయకులతో టిడిపి పార్టీ అబ్జర్వర్ దేవినహళ్లి ఆనంద్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బూత్లవారీగా మెజార్టీ తగ్గిన గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టి రాబోవు ఎన్నికల్లో మెజారిటీ పెంచే విధంగా కృషి చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు.అదేవిధంగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి పార్టీ బలోపేతంపై దృష్టి ఈ సందర్భంగా మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సింగల్ విండోఅధ్యక్షుడు గణేష్, ప్రధాన కార్యదర్శి నాగరాజుల సమక్షంలో అబ్జర్వర్కు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశం నందు టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, పి ఆర్ నరసింహమూర్తి,మండల క్లస్టర్ కో కన్వీనర్లు మంజు తారక్, చెన్నప్ప, సీనియర్ నాయకులు జయకుమార్, మద్దనకుంట రఘు, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు మహాలింగప్ప, నియోజకవర్గ ట్రేడర్స్ కమిటీ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ గుప్తా, మాజీ ఎంపీపీ రామిరెడ్డి,ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి నిద్ర గట్ట హనుమంతరాయ, యువ నాయకులు నాగోనపల్లి మంజునాథ్, కెంకెర తమ్మరాయప్ప, డీలర్లు నాగరాజు మాజీ డీలర్ శ్రీనివాస్, నవీన్ కుమార్, రఘు, వివేక్, పంచాయతీ కన్వీనర్లు నాగరాజు, బిఎస్ నాగరాజు, ఆనంద్ పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి...!..

**డివిజన్ వ్యవసాయ ఉపసంచాలకులు లక్ష్మానాయక్ వెల్లడి**

ధర్మవరం రూరల్ డిసెంబర్ 1 ప్రభాతవార్త



రైతులకు ఉలవలు పంపిణీ చేస్తున్న ఏడిఏ

ధర్మవరం డివిజన్ పరిధిలో 1700 క్వింటాలు ఉలవలు మంజూరైనట్లు డివిజన్ వ్యవసాయ సంచాలకులు లక్ష్మానాయక్ తెలిపారు. సోమవారం ధర్మవరం మండల పరిధిలోని రేగాటిపల్లి గ్రామంలో రైతులకు ఉలవలను ఏడిఏ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, కనగానపల్లి, సికేపల్లి, రామగిరి మండలాలకు సంబంధించి 1700 క్వింటాలు ఉలవలు మంజూరయ్యారు. ఒక్కొక్క రైతుకు 10 కేజీలు చొప్పున రూ. 110 చెల్లించి ఉలవలు పొందాలన్నారు. రైతులు పట్టాదార పాస్ పుస్తకం,ఆధార్ కార్డు రైతు సేవా కేంద్రాల వద్దకు తీసుకు రావాలని ఆయన కోరారు. అదేవిధంగా ఈ క్రాప్ చేసుకోవాలన్నారు. ప్రతి రైతు ప్రత్యామ్నాయ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముస్తఫా, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన



విద్యార్థులచే ర్యాలీని ప్రారంభిస్తున్న వైద్యాధికారులు

రొళ్ల డిసెంబర్1 ప్రభాతవార్త:

హెచ్ఐవి /ఎయిడ్స్ పై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ఏటా డిసెంబరు 1నప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంఖిగా నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారులు పేర్కొన్నారు. సోమవారం రొళ్ల మండలం ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ఐవీ /ఎయిడ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులచే ఆసుపత్రి నుంచి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎయిడ్స్ సంక్రమించకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలను తెలియజేయడంతోపాటు వ్యాధిగ్రస్థుల సంరక్షణ, వారి హక్కులను కాపాడటం ముఖ్య ఉద్దేశం అన్నారు. హెచ్ఐవి ప్రధానంగా రక్తంలో ఉండే తెల్ల రక్త కణాలలో భాగమై సిడి4 అనే కణాలను నాశనం చేసి ఇవి శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని మెరుగుపరుస్తూ అనారోగ్యాల నుంచి మానవుడిని రక్షిస్తాయి అన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ సంక్రమించిన వారితో ఆరక్షిత శృంగారంలో పాల్గొనడం,వారి రక్తాన్ని ఇతరులకు ఎక్కించడం,వ్యాధిగ్రస్తులకు వాడిన చిరంజీవిలను ఇతరులకు ఉపయోగించడం లాంటి వాటితో వ్యాధి సంక్రమించే అవకాశం ఎక్కువ అన్నారు.హెచ్ఐవి సంక్రమించకుండా ప్రజలు ముందు జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు కుల్దీప్, సృజన, మంజుల,అంజనప్ప, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# గుంతకల్ రైల్వే స్టేషన్‌కు వెళ్లాలంటే నరకమే....

**డబల్ రోడ్డును ఏర్పాటు చేయండి...**

గుంతకల్ రైల్వే డిశంబర్ 01 : ప్రభాత వార్త :



ఇరుకుగా ఉన్న రైల్వే స్టేషన్ కు వెళ్లే దారి..

దేశంలోని రైల్వే స్టేషన్లు కేంద్ర ప్రభుత్వం రైల్వే స్టేషన్లను అందంగా ఆధునికరణ వద్ద తిలో సౌకర్యాలతో అభివృద్ధి చేపడుతున్నారు. అందులో భాగంగా కొన్ని రైల్వే స్టేషనులకు వెళ్ళు రహదారులను సైతం సుందరీకారంగా డబుల్ రోడ్డు ఏర్పాటు చేస్తున్నారు. గుంతకల్ డివిజన్లో ఉన్న గుంతకల్ రైల్వే స్టేషన్ కు వెళ్లాలంటే రైల్వే ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందికి గురికావలసి వస్తుంది రైల్వే ప్రయాణికులు టూవీలర్లు గాని ఆటోలు,కార్లు, బస్సు లు రైల్వే స్టేషన్ కు చేరుకోవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఒకపక్క ట్రైన్ వచ్చే సమయానికి ముందుగానే ప్రయాణం చేసిన రైల్వే స్టేషన్ రోడ్డు వెళ్లే రోడ్డు ఇరుకుగా అతి చిన్నగా రోడ్డు కావడంతో ప్రయాణికులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రైల్వే స్టేషన్ కి వెళ్లాలంటే గంటలకు కొద్ది సమయం పడుతుందని . రైల్వే స్టేషన్ కు వెళ్లే దారి కేవలం 10 అడుగుల రోడ్డు కావడంతో మరోపక్క రోడ్డుకు ఆనుకొని రైల్వే అధికారులు ప్రైవేట్ వ్యక్తులకు అద్దె రూపంలో టెంకాయల షాపులు, బట్టల షాపులు, పండ్ల దుకాణాలు మరియు ఇతర షాపులకు రోడ్డుకు ఆనుకొని షాపులు ఏర్పాటు చేయడంతో రోడ్డు అతి చిన్నగా కావడంతో వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు . రైల్వే అధికారులు రైల్వే స్థలాలకు కోట్లలో ప్రైవేటు వ్యక్తులకు లీజులకు ఇచ్చి ఆదాయంపై దృష్టి పెట్టారు. ఒకపక్క పట్టణంలో అతిపెద్ద షాపింగ్ మాల్లు రైల్వే స్టేషన్ కు వెళ్ళు దారిలో ఏర్పాటు చేయడంతో రైల్వే ప్రయాణికులు ఆ రోడ్డు వెంట వెళ్లాలంటే ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. నూతన షాపుల ప్రారంభోత్సవంలో సినీ తారలు పట్టణంలో వచ్చినప్పుడు రైల్వే స్టేషన్ కు రైల్వే ప్రయాణికుడు చేరుకోవాలంటే తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది . రైల్వే అధికారులు రైల్వే స్టేషన్ కు వెళ్ళు దారులను డబల్ రోడ్డుగా చేస్తే రైల్వే ప్రయాణికులు రైల్వే స్టేషన్ కు వెళ్లడానికి సులభంగా రైల్వే స్టేషన్ కు చేరుకోగలరని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు వాహనాలను మరియు ప్రజల ఇబ్బందుల దృష్టిలో ఉంచుకొని డబుల్ రోడ్డు ను ఏర్పాటు చేయగలరని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ

బత్తలపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త



పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ,డిప్యూటీ ఎంపీడీఓలు

ప్రతినెల రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న వివిధ రకాల పెన్షన్లను లబ్దిదారుల ఇంటింటికి సచివాలయ ఉద్యోగులు, కార్యదర్శులు, విఆర్ఓలు వెళ్లి అందజేశారు. డిశంబర్ నెలకు పెన్షన్ నగదును సోమవారం ఉదయం నుంచి పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మండలంలోని కొన్ని గ్రామాలలో టీడీపీ నాయకుల చేతులు మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. మండలంలో వృద్ధాప్య, వితంతు,వికలాంగ తదితర సామాజిక పింఛన్లు మొత్తం 6,171 ఉన్నాయి.సోమవారం సాయంత్రం 6గంటల వరకు 5,865 మందికి పంపిణీ చేసి 95 శాతం పింఛన్ల పంపిణీ జరిగింది. సాయంత్రం 7గంటల వరకు పంపిణీ చేస్తుండడంతో పంపిణీ శాతం పెరగవచ్చునని ఎంపీడీవో నరసింహనాయుడు తెలిపారు.మండలంలోని సంజీవపురంలో ఎంపీడీఓ నరసింహనాయుడు, డిప్యుటీ ఎంపీడీఓ క్రిష్టప్ప పింఛన్లు పంపిణీని పర్యవేక్షించారు.

# అయ్యప్ప మాలదారులకు బిక్ష ఏర్పాటు

పరిగి డిసెంబర్ 1(ప్రభాత వార్త):



తీర్థ ప్రసాదాలు అందజేస్తున్న గురుస్వామి

పరిగి మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయం నందు మాలధారులకు బిక్ష ఏర్పాటుచేసిన తెలుగు యువత జిల్లా కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ అత్యంత నియమ నిష్టలతో మండలకాలం (41) రోజులు దీక్ష చెప్పట్టిన అయ్యప్ప మాలధారులకు భిక్ష ఏర్పాటు చేయడం ఆత్మ సంతృప్తిని ఇచ్చిందని తెలియజేశారు, ఇలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తానని, ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు, తదనంతరం గురుస్వామి నరసింహప్ప మాట్లాడుతూ అయ్యప్ప భక్తులకు బిక్ష ఏర్పాటు చెయ్యడం సంతోషకరంగా ఉందంటూ అదే విధంగా అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళల అకుటుంబం పై చల్లని చూపు ఉండాలంటూ ఆశీర్వదించారు, అనంతరం స్వాములు శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఎరువుల దుకాణాలలో ఇంటర్నల్ స్క్వాడ్ ఆకస్మిక తనిఖీలు

చెన్నేకొత్తపల్లి,డిసెంబర్, 01(ప్రభాతవార్త)



ఎరువుల దుకాణాలు తనిఖీ చేస్తున్న దృశ్యం

మండలంలోని పలు ఎరువుల దుకాణాలలో ఇంటర్నల్ స్క్వాడ్ టీం, సోమవారం, ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా, దుకాణాలలో ఎరువుల లైసెన్సులు, భౌతిక నిల్వలు అలాగే, ఈపాస్ మిషన్లలో నమోదైన విక్రయాల వివరాలను టీం క్షుణ్ణంగా పరిశీలించింది. నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు అని ఏ.డి. కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు (ఏ.డి.) కృష్ణయ్య మాట్లాడుతూ, ఎరువుల డీలర్లు తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనల గురించి వివరించారు. డీలర్లు కచ్చితంగా రైతులకు కొనుగోలు చేసిన ఎరువులకు సంబంధించిన బిల్లు రసీదులను ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి దుకాణంలోనూ ఎరువుల ధరల పట్టికను ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా ప్రదర్శించాలని సూచించారు. డీలర్లు కేవలం నాణ్యమైన ఎరువులను, పురుగుమందులనే విక్రయించాలని తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన డీలర్లపై తగు చర్యలు తీసుకోబడతాయని ఏ.డి. కృష్ణయ్య హెచ్చరించారు. ఈ ఆకస్మిక తనిఖీలు మరో వారం రోజుల పాటు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు, రైతులకు ఎరువులు సరసమైన ధరలకు నాణ్యమైన ఎరువులను అందేలా చూడడమే ఈ తనిఖీలు ముగ్గ ఉద్దేశం అని అన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి (ఎం.ఏ.ఓ.) మురళీకృష్ణ, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి

**శోక సముద్రంలో గుడ్డంపల్లి గ్రామం**

మడకశిర టౌన్ డిసెంబర్1 ప్రభాతవార్త.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భార్య భర్తలు

మడకశిర మండల పరిధిలోని గుడంపల్లి గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి సతీమణి జ్యోతి, మరో ముగ్గురు తో పాటు కృష్ణారెడ్డి జ్యోతి దంపతుల కుమారుని పరీక్ష నేపథ్యంలో కర్ణాటక ప్రాంతం బెంగళూరు కుమాడికి బస్సు ఎక్కించడం కోసం బెంగళూరు వెళుతున్న తండ్రి తల్లి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన మడకశిర మండలం గుడ్డంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది .ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.గుడ్డంపల్లి గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి,జ్యోతి కుమారుడు కర్ణాటక రాష్ట్రం హాసన్ జిల్లాలో డాన్ బాస్కో కళాశాలలో చదువుతున్నాడు ఇతను బెంగళూరు నుండి తెల్లవారుజాము నాలుగు గంటలలో హాసన్ బయలుదేరే బస్సు టికెట్ బుక్ చేసి తెల్లవారుజాము మూడు గంటల కు గుడ్డంపల్లి గ్రామం నుంచి బయలుదేరారు 20 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత కర్ణాటకలోని వసికేర జడ గుండెన హళ్లి వద్ద డివైడర్ను కారు ఢీకొట్టడంతో కారు బోల్తా పడింది .ఈ ప్రమాదంలో భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయం తెలిసిన గుడ్డంపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.గ్రామం శోక సముద్రంలో మునిగిపోయింది కారులో ఉన్న కుమారుడు మధు చిదాంబ రెడ్డి ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు హైవే పెట్రోలింగ్ పెట్రోలింగ్ వాహనం వారుమధుగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అప్పటికే తల్లిదండ్రు లు మృతి చెందారు. మృతులకునివాళులర్పించిన వైసిపి నాయకులు మృతుడు కృష్ణారెడ్డి వైసీపీ పార్టీ గ్రామపంచాయతీ మెంబర్ ఇతని మృతి వార్త తెలిసిన వైసీపీ నేతలు పలువురు గుడ్డంపల్లి గ్రామానికి వెళ్లి మృతులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైకాపా నేతలు రవి శేఖర్ రెడ్డి , గోవర్ధన్ రెడ్డి ,రంగే గౌడ్ , ఆనంద రంగారెడ్డి , రంగనాథ్ తదితరులు మాట్లాడుతూ: రోడ్డు ప్రమాదంలో కృష్ణారెడ్డి దంపతులు మృతి చెందడం పట్ల తీవ్ర ఆవేదాన్ని వ్యక్తం చేస్తూ పార్టీ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు..

# నివారణయే తప్పా చికిత్స లేదు

**-ఎయిడ్స్ పట్ల అవగాహన ర్యాలీ**

గుత్తి, డిసెంబర్ 1 ప్రభాతవార్త





గుత్తిలో ర్యాలీ చేస్తున్న దృశ్యం

నివారణ చర్యలు మినహా, చికిత్స లేని ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని వక్తలు నొక్కిచెప్పారు. గుత్తి పట్టణంలో సోమవారం అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని ఏపి ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ విభాగం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రి నుండి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా గాంధీచౌక్ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం హెచ్ఐవి పట్ల కరపత్రాలు పంపిణీ చేసి తదుపరి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కాశీవిశ్వనాథచారి, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎల్లప్ప, ప్యానల్ అడ్వకేట్ విసి గంగాధర్, మోహన్‌రెడ్డి, ఇస్మాయిల్, టైపిస్టు సాదిక్, టిబి యూనిట్ సభ్యులు దేవదాస్, మన్సూర్, హాండ్స్ ప్రెసిడెంట్ అలివేలమ్మ, మేనేజర్ రమేష్, విష్ణు, ఐసిటిసి కౌన్సిలర్ వెంకటేష్, ఎల్‌టి అమర్, ఏఎన్ఎం కవిత, రాధాకుమారి, శంషాద్, కృష్ణవేణి, లావణ్య, పాల్గొన్నారు.

# వృద్ధుల జీవితాల్లో వెలుగు కోసమే...రెట్టింపు సొమ్ము పింఛన్లు

**-వికలాంగులకు ఇంటి వద్దనే పింఛన్లు పంపిణీ చేసిన...గోరంట్ల తెలుగు తమ్ముళ్లు -హాజరైన స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, నిమ్మల శ్రీధర్, నాగేనాయక్, నరేష్**

గోరంట్ల, డిసెంబర్ 1 ప్రభాతవార్త



పెన్షన్లు పంపిణీ చేస్తున్న నాయకులు

వృద్ధులకు వివిధ రకాల వికలాంగులకు చేయూతగా ప్రభుత్వం మంజూరు చేస్తున్న పెన్షన్ సొమ్మును ఒకటో తారీకు తెల్లవారు జామున వారి గడపవద్దకు వెళ్లి మీకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇస్తూ పింఛన్ సొమ్మును బాధిత లబ్ధిదారులకు అందజేశారు గోరంట్ల తెలుగు తమ్ముళ్లు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు హస్త కళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, మండల టిడిపి సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్, సర్పంచు సరోజ నాగేనాయక్, మాజీ సర్పంచు నరేష్ తదితరుల ఆధ్వర్యంలో 2వవార్డు పరిధిలోని టిడిపి నేత నిమ్మల శ్రీధర్ ఇంటి ప్రాంతంలో ఉప్పలూరు వికలాంగులకు టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా పడకగదికే పరిమితమైన వేణుగోపాల్‌శర్మ, వేణుగోపాల్ మంజుల, ప్రత్యూష తదితరుల వారి వారి ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు అందజేసి తమ సేవా బావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో చౌడేశ్వరికాలనీ పవన్, రఘునాథరెడ్డి, కమ్మవారిపల్లి వెంకటేష్, కురుబ మహేంద్ర, మైలారి ఈశ్వర, బూత్ కన్వీనర్ మునిస్వామి, కమ్మలవాండ్లపల్లి మల్లికార్జున, పెన్షన్ పంపిణీ సిబ్బంది గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

గుంతకల్లు, డిసెంబర్ 1 ప్రభాతవార్త



అరటి రైతులతో మాట్లాడుతున్న నాయకులు

అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి సురేష్ అన్నారు. సోమవారం మండలంలోని కసాపురం గ్రామ పరిధిలోని చెన్నప్ప కొట్టాల ప్రాంతంలో అరటి సాగును పరిశీలించి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మండి ఏజెంట్లు, ప్రైవేట్ వ్యాపారస్తులు కుమ్మక్కై అరటి ధరలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం అరటిని కిలో 20 రూపాయలకు కొనుగోలు చేయాలని కోరారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ధరలు లేకపోవడంతో పెట్టుబడులు కూడా చేతికందడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి అరటి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథ్‌రెడ్డి, రామాంజనేయులు, నాయకులు రాందాస్, నారాయణ, షేక్షావలి, బాషా, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ రోడ్డుకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే

కుందుర్పి, డిసెంబర్ 1, ప్రభాత వార్త

కుందుర్పి మండలం అప్పిలేపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంవచ్చే మట్టి రోడ్డుకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకోని 26లక్షలతో సిమెంట్ రోడ్డు మంజూరు చేయించారు.ఈ సందర్భంగా సోమవారం టీడీపీనేత దేవినేనిధర్మతేజ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయించి ఆ రోడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమం లో అప్పిలేపల్లి పంచాయతీ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాలొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

గుంతకల్లు, డిసెంబర్ 1 ప్రభాతవార్త



పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

గుంతకల్లు పట్టణంలోని భాగ్యనగర్ 31వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవ్వా, తాతలకు అండగా నిలిచేందుకు 3 వేలు ఉన్న పెన్షన్లను ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి ఇవ్వడం జరుగుతోందన్నారు. అలాగే మంచానికి పరిమితమైన వారికి 15 వేలు, వికలాంగులకు 6 వేలు ఇస్తున్నామన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మమేకమై సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, మున్సిపల్ కమీషనర్ నయీమ్ అహమ్మద్, మండల కన్వీనర్ రామన్నచౌదరి, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, కౌన్సిలర్లు నాగేష్, మాజీ కౌన్సిలర్ రంగన్న, నాయకులు గుజరి మహమ్మద్‌ఖాజా, ఫ్రూట్ మస్తాన్, వార్డు ఇన్‌చార్జ్‌లు రామరాజుయాదవ్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకు సన్నద్ధం కండి..!

**-కేంద్ర, రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయి-ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్-6 హామీలు అమలులో ప్రభుత్వ విఫలం-పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి**





పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి

ఉరవకొండ, డిసెంబరు 1 ప్రభాతవార్త



హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ పార్టీ తరపున పోటీచేసి చట్టసభల్లో ప్రజల గొంతుకను వినిపించడానికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి పిలుపునిచ్చారు. పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో సోమవారం పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.బి.చెన్నరాయుడు అధ్యక్షతన జరుగగా ఆయనతోపాటు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి జె.మల్లికార్జున, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతీప్రసాద్, కూడేరు, వజ్రకరూరు మండలాల కార్యదర్శులు నాగేంద్రకుమార్, సుల్తాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని వాపోయారు. రాష్ట్రంలో టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్-6 హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశంలో ప్రజాస్వామ్యం కాకుండా మోదీ స్వామ్యం కొనసాగుతోందని అన్నారు. ప్రతి ఎన్నికల్లోనూ ఈవీఎంల ట్యాంపరింగ్ జరుగుతోందని అనేక ఆరోపణలు రావడం అత్యంత ప్రమాదకరమన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని నిరుద్యోగ భృతి ఊసే లేదన్నారు. పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇంటిస్థలం ఇచ్చి పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తామన్న హామీను చంద్రబాబు విస్మరించారన్నారు. నిరుపేదల పక్షాన వారి హక్కుల సాధన సీపీఐ పార్టీ ఉద్యమాలు నిర్వహిస్తుందని అయితే చట్టసభల్లో ప్రజల గొంతుకను వినిపించగలిగితే ప్రభుత్వాలపై ఒత్తిడి పెరుగుతుందన్నారు. సీపీఐ పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈనెల 11న జిల్లాలో జరిగే శతాబ్ది ఉత్సవాల్లో పార్టీ, అనుబంధ సంఘాలు పాల్గొని పార్టీ పోరాట యోధుల కుటుంబాలను సన్మానించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ వజ్రకరూరు మండల సహాయ కార్యదర్శి హసేన్‌బాషా, సీనియర్ నాయకులు గన్నే మల్లేసి, పురిడి తిప్పయ్య, నేసే వెంకటేశులు, శ్రీధర్, ముట్టలా శ్రీరాములు, రైతు సంఘం నాయకులు రమణ, బసవరాజు, ప్రసాద్, నారాయణమ్మ, మల్లరాయుడు, వనజాక్షి, హనుమంతు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పట్ల విద్యార్థులకు అవగాహన..

కొత్తచెరువు డిసెంబరు 1 ప్రభాతవార్త.



నెహ్రూ సర్కిల్ నందు మానవహారం ఏర్పాటు చేసిన విద్యార్థుల దృశ్యం

హెచ్ఐవి ఎయిడ్స్ వల్ల ఎదుర్కొనే నష్టాలు వాటి నివారణోపాయాలు విద్యార్థులకు ప్రిన్సిపల్ జ్యోతిర్లత అవగాహన కల్పించారు ముందుగా శ్రీ సత్య సాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో విద్యార్థులకు రెడ్ రిబ్బన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు అనంతరం కళాశాల నుంచి నెహ్రూ సర్కిల్ వరకు విద్యార్థులు ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాలలో ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. సమీప ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ఎయిడ్స్ నివారణ చర్యలు పై అవగాహన కల్పించారు. ఎయిడ్స్ నివారణ ఆరోగ్య పరిరక్షణ యువత బాధ్యత వంటి అంశాలపై విద్యార్థులు తమ అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతిర్లత , ఆర్ఆర్సి నోడల్ ఆఫీసర్ ఆర్ సంజీవరెడ్డి, ఎన్సిసి సిటిఓ మంజునాథ్, కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పిఎం ఆవాస్ యోజన దరఖాస్తుకు గడువు పెంపు

గుడిబండ డిసెంబర్ 1 ప్రభాతవార్త

ప్రభుత్వం పిఎం ఆవాస్ యోజన పథకం కింద పేదలకు అందిస్తున్న నూతన గృహాల నిర్మాణం కోసం దరఖాస్తుల నవంబర్ 30 తేదీకి గడువు ముగియడంతో ప్రభుత్వం మరోసారి ప్రభుత్వం గడువు పెంచినట్లు గృహనిర్మాణ శాఖ మండల అధికారి త్రిశూల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు అవసరమైన పేద ప్రజలు దరఖాస్తులు చేసుకోవడానికి ప్రభుత్వం ఈనెల 15 వ తేదీ వరకు అవకాశం కల్పించిందని కావున అవసరమైన పేద ప్రజలు ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ బుక్,కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, జాబ్ కార్డులు వంటి పత్రాలను గ్రామ సచివాలయంలో ఉండే ఇంజనీరింగ్ అసిస్టెంట్ తో మీ స్థలంలో జియో ట్యాగ్ చేయించుకోవాలని తెలిపారు.

## రైల్వే ఉద్యోగ విరమణ పత్రాలు అందజేత

గుంతకల్ రైల్వే, డిశంబర్ 01 ప్రభాత వార్త


రైల్వే ఉద్యోగస్తులకు పదవి విరమణ పత్రాలు అందజేస్తున్న చంద్రశేఖర గుప్తా

గుంతకల్లు రైల్వే డివిజన్ కార్యాలయంలో పదవీ విరమణ పొందుతున్న ఏడుగురు ఉద్యోగులకు మరియు ఇద్దరు నాన్‌రిటైర్మెంట్ కుటుంబాలకు సెటిల్‌మెంట్ పత్రాలను అందజేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు పింఛన్‌దారులకు వివిధ పెట్టుబడి పథకాల గురించి కూడా అవగాహన కల్పించారు. గుంతకల్ డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ పదవీ విరమణ పొందుతున్న వారు తప్పనిసరిగా పద్ధతి ప్రకారం ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, సమతుల్యమైన జీవనశైలిని పాటించాలని, నమ్మకమైన వాటిలో డబ్బు ఆదా చేసుకోవాలని నమ్మకమైన బ్యాంకులలో మాత్రమే పెట్టుబడులు పెట్టాలని సూచించారు. ఉద్యోగుల సేవలను ప్రశంసించి, ఆరోగ్యవంత మైన జీవితాన్ని గడపాలని వారికి సూచించారు.

## గుప్తా కళాశాలలో ఘనంగా గీత జయంతి వేడుకలు

**భగవద్గీత 100 శ్లోకాల పారాణం చేస్తున్న గుప్త కళాశాల విద్యార్థులు**

అగళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త


సామూహిక గీతా పారాయణం చేస్తున్న కే జి ఏ గుప్తా కళాశాల విద్యార్థులు

సోమవారం మార్గశిర శుక్లపక్షం ఏకాదశి రోజున గీతా జయంతి అనగా భగవద్గీత పుట్టినరోజును శ్రీ కేజేప గుప్తా డిగ్రీ అండ్ జూనియర్ కళాశాలలో గీతా జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన హైందవి సంస నుంచి శ్రీ రామనపల్లి శ్రీనివాసు మూర్తి గారు అలాగే కృష్ణమూర్తి గారు రిటైర్డ్ కర్ణాటక బ్యాంకు మేనేజర్, భాస్కర్ గారు, డిగ్రీ కళాశాల లెక్చరర్ మల్లికార్జున రావు గారు, అగళి మండల ఎంఈఓ అధికారి అయిన శ్రీ కృష్ణమూర్తి రాజు గారు మొదలైన ముఖ్య అతిథులు విచ్చేసి విద్యార్థులకు భగవద్గీత గురించి అనగా భగవద్గీతలో ఉండే 700 లోకాలకు గాను విద్యార్థులు 100 శ్లోకాలను ఒకే కాలంలో వందమంది విద్యార్థులు ఇరిగే పల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులు అలాగే కేజే గుప్తా డిగ్రీ మరియు జూనియర్ కళాశాల విద్యార్థులు అందరూ 100 శ్లోకాలను పారాయణం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ కృష్ణం రాజు సారు విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉండాలని భగవద్గీతంలోని సారాంశాన్ని విద్యార్థులకు బోధించడం జరిగినది. అలాగే ఇతర ముఖ్య అతిథులైన శ్రీనివాస్ మూర్తి గారు విద్యార్థులు భవిష్యత్తులో మంచి మంచి కోర్సులను చేసి ఉత్తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఇతవు పలికారు అలాగే రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ కృష్ణమూర్తి సారు విద్యార్థులను ఉద్దేశించి భగవద్గీతలోని సారాంశాన్ని ప్రతి ఒక్కరు విని అందరూ అందులో ఉండే అంశాల్ని నేర్చుకున్నట్లయితే మనిషి జీవితంలో శాంతి నెమ్మది సత్ప్రవర్తన అలాగే ధైర్యం మొదలైన అంశాలు వస్తాయని విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీ కేజీ గుప్తా కళాశాల గౌరవ అధ్యక్షులు కల్లప్ప గారు సెక్రెటరీ శ్రీనివాస్ మూర్తి గారు కరస్పాండెంట్ హనుమంతరాయప్ప సార్ గారు అలాగే ప్రిన్సిపాల్ రఘురాం గారు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నరు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇరిగేపల్లి హెడ్ మాస్టర్ శ్రీ రాఘవేంద్ర రావు గారు విద్యార్థులకు గీతా బోధన చేసి వారి విద్యార్థులను పారాయణం చేయడానికి కూడా తీసుకొనివచ్చి భగవద్గీతయొక్క సారాంశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షులైన బిటి కృష్ణప్ప గారు, కోఆర్డినేటర్ శివప్ప, ట్రస్ట్ రవికుమార్ గారు రంగనాథ అప్ప గారు మొదలైన వారు పాల్గొన్నారు.

## 4న హేమావతి సిద్దేశ్వర స్వామి లక్ష దీపోత్సవం మరియు పూల రథోత్సవ వేడుకలు

అమరాపురం డిసెంబర్1 ప్రభాత వార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో పవిత్ర పుణ్యక్షేత్రంగా, భక్తుల కొంగుబంగారంగా మానవాకృతిలో భక్తులకు దర్శనం ఇచ్చే దక్షిణ భారతదేశంలోనే పేరుగాంచిన హేమావతి హింజేరు సిద్ధేశ్వర స్వామి లక్ష దీపోత్సవం మరియు పూలరథోత్సవ వేడుకలను ఈనెల 4వ తేదీ గురువారం వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌట్, దేవదాయ శాఖ ఈవో నరసింహారాజులు తెలిపారు. మార్గశిర శుద్ధ పౌర్ణమి గురువారం ఉదయమే సుప్రభాత సేవ, రుద్రాభిషేకం కార్యక్రమాలతో ప్రారంభమై రాత్రి 7 గంటలకు లక్షద్వీపోత్సవం మరియు పూల రథోత్సవం 26వ వార్షికోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసే వివిధ సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు శ్రీ సిద్దేశ్వర స్వామి అన్నదాసోహ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు అశ్వత్ నారాయణ, తిప్పేస్వామి, ఈరన్న తదితరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాయంత్రం హిందూ ధార్మిక జన జాగృతి కార్యక్రమం బెంగళూరు కుమారి హారిక మంజునాథులచే నిర్వహించబడునని, అదేవిధంగా చిత్తూరు జిల్లా శ్రీ మంజునాథ నాటకమండలి వారిచే భక్తి పరవశమైన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటక ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు వారు కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, హిందూపురం ఎంపీ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణతదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నట్లు పేర్కొన్నారు,

## పరీక్షా సమయానికి అనుగుణంగా బస్సులు నడపండి


మాట్లాడుతున్న బాబావలి

హిందూపురం టౌన్ డిసెంబర్ 01 ప్రభాతవార్త

డిగ్రీ విద్యార్థుల పరీక్షా సమయానికి అనుగుణంగా ఆర్టిసి బస్సులు నడపాలని పిడిఎస్యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బాబావల్లి కోరారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 6400 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు డిగ్రీ కళాశాల ఫీజులకు సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి హాల్ టికెట్ ఇవ్వాలని అన్నారు. విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న ప్రైవేటు కళాశాల యాజమాన్యాలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డిగ్రీ విద్యార్థుల సెమిస్టర్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు విద్యార్థి సంఘం నాయకులు నాగేంద్ర, మహేష్, అఖిల్, సంతోష్, యశ్వంత్, నవీన్, మహేష్, లక్ష్మీపతి, రోహిత్, సందీప్, లిఖిత్, ఆకాష్ పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేయండి

పార్టీ పరిశీలకుడు కుంటిమద్ది రంగయ్య


నాయకులతో సమాసమైన పార్టీ పరిశీలకుడు

బత్తలపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి టిడిపి పార్టీనీ బలోపేతం చేయాలని పార్టీ పరిశీలకుడు జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు రామగిరి మాజీ ఎంపీపీ కుంటిమద్ది రంగయ్య పేర్కొన్నారు. గత ఎమ్మెల్యే ఎన్నికలలో బూతులలో వచ్చిన ఓటింగ్ శాతంపై సోమవారం టిడిపి పార్టీ కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోపార్టీ పటిష్టతపై నాయకులకు పలుసూచనలు చేశారు. మెజారిటీ రాని గ్రామాలలో పార్టీని బలేపేతం చేయాలని వివరించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వాన్ని తిరుగులేని మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు. గ్రామాలలో ఇల్లు, పెన్షన్లు, సిసి రోడ్లు తదితర సమస్యలపై ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా నాయకులకు సూచించారు. సమావేశంలో క్లస్టర్ ఇన్చార్జులు కాకర్ల సురేంద్ర నాయుడు, నెట్టెం రమణ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి రవి, నలబోయినపల్లి సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, కృష్ణారెడ్డి, నారాయణస్వామి, కమతం మోహన్, సాయి, సూరి, గడిపూటి బాబు, సదాశివ, రాయుడు, రాజు, అక్కులప్ప, శ్రీనివాసులు, కిష్టయ్య, చంద్రశేఖర్ గౌడ్, అనంత, ఓబులేసు, ఆదిలక్ష్మి, చంద్ర, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి...!

ధర్మవరం రూరల్ డిసెంబర్ 01 ప్రభాతవార్త

సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో, బెంగళూరు వైట్‌ఫీల్డ్ వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ధర్మవరం మండలంలోని నేలకోట గ్రామంలో డిసెంబర్ 3వ తేదీ బుధవారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ఆయుష్ ఆరోగ్య మందిర్ వద్ద ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడనుంది. ఈ శిబిరంలో క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, రక్తపోటు, మధుమేహం, కీళ్లు–ఎముకలు, కిడ్నీ, గ్యాస్ట్రో, న్యూరో సర్జరీ, ఇ.ఎన్.టి. తదితర విభాగాల్లో ప్రముఖ నిపుణ వైద్యులు ప్రత్యక్షంగా సేవలందించనున్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ని.ది.బి., ఎకో, క్యాన్సర్ స్క్రీనింగ్, బి.పి., ఆర్.బి.ఎస్. వంటి అత్యవసర పరీక్షలు పూర్తిగా ఉచితంగా అందించే విధంగా ఈ శిబిరాన్ని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ ఏర్పాటు చేయించారు. ఈ శిబిరం ద్వారా చికిత్స అవసరమైన వారికి ఎన్టీఆర్ వైద్యసేవ మరియు ఆయుష్మాన్ భారత్–శిలీరిత్త్రిప్రథకాల ద్వారా పూర్తిగా ఉచిత శస్త్రచికిత్స సదుపాయాలు కూడా కల్పించబడనున్నాయి. సాధారణ ప్రజలు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా నిపుణుల చే వైద్య సేవలు పొందే అవకాశం ఉందన్నారు ధర్మవరం మండలం పరిసర ప్రాంతాల వారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

## కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

రాయదుర్గం రూరల్ డిసెంబరు 01 ప్రభాతవార్త


మానవహారం నిర్వహించిన ఉపాధ్యాయులు విద్యార్థులు

రాయదుర్గం స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్సిసి మరియు ఎన్ఎస్ఎస్ విభాగాలు రాయదుర్గం పట్టణంలో ఆర్ అండ్ బి బంగ్లా నుండి వినాయక సర్కిల్ దాకా వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన సభలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యస్.శ్రీనివాసులు ప్రసంగిస్తూ కళాశాలలో అధికంగా అమ్మాయిలు ఉండడం జరుగుతున్నదని మీరు అన్ని విషయాల పట్ల చక్కని అవగాహన పెంచుకొని ఆయా కుటుంబాలని చైతన్యవంతం చేయాల్సి ఉంటుందని అందులో భాగంగానే ఎయిడ్స్ పట్ల కూడా అవగాహన పెంచుకొని మీ కుటుంబాలని మీ చుట్టుపక్కల వారిని కూడా చైతన్యవంతం చేయాలని కోరారు. ఎయిడ్స్ మహమ్మారి ప్రతాపం కొద్ది వరకు తగ్గించినప్పటికీ దాని పట్ల అప్రమత్తంగానే వ్యవహరించాలని అన్నారు. ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు డిబేట్, రంగోళి, పోస్టర్ ప్రజెంటేషన్ మొదలైన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఆ తర్వాత కళాశాల మైదానంలో మానవహారంగా ఏర్పడి ఎయిడ్స్ గురించి అవగాహన కలిగించే నినాదాలు పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు సీనియర్ కే లక్ష్మీనారాయణ, బాల నరసింహులు, ఫరీసా పిర్ధోస్, బాబు, జి సి వి ప్రసాద్, విజయ్ కుమార్, ఎం లక్ష్మీనారాయణ ,రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ పాలరాజు, ఎన్ఎస్ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు డి.నారాయ ణ జి కోదండరాములు, దొడ్డ నాగప్ప, తదితర అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరికి మరింత అవగాహన అవసరం -డాక్టర్ రంగయ్య

కనేకల్ డిసెంబర్ 01 ప్రభాతవార్త


అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రంగయ్య

ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మరింత అవగాహన చేసుకోవాలని ఆడిటర్ రంగయ్య ప్రజలకు సూచించారు. డిసెంబర్ ఒకటో తేదీన ప్రపంచ హెడ్ దినోత్సవ సందర్భంగా కనేకల్ క్రాస్ నందు గల హార్డ్ డ్యూటీ హాస్పిటల్ నందు డాక్టర్ రంగయ్య ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రంగయ్య మాట్లాడుతూ హెచ్ఐవి వాళ్లతో పోరాడిన వారి జ్ఞాపకాలను స్మరించుకుంటూ హెచ్ఐవివి పట్ల ప్రతిస్పందనతో సాధించిన ప్రగతిని జరుపుకునే కార్యక్రమాలకు ఈరోజు అంతం చేసామన్నారు. హెచ్ఐవి పై అవగాహన పెరిగినప్పుడు నియంత్రించే అవకాశం ఉందని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శీను షబానా కిరణ్ అవినాష్ లాప్ టెక్నీషియన్ పజిల్ సురేష్ మహాలక్ష్మి నాగలక్ష్మి వరలక్ష్మి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణం జియో ట్యాగ్ గడువు పొడిగింపు

రొళ్ల డిసెంబర్1 ప్రభాతవార్త:

ప్రధాన మంత్రి ఆవాస యోజన పథకం కింద గృహ నిర్మాణం కోసం అప్లైచేసిన వారు మరియు చేయని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ నెల14 వరకు ఆయా సచివాలయంలో అప్లైచేసుకో వలసిందిగా మండల టిడిపి కన్వీనర్ ఈరన్న కోరారు. హౌసింగ్ ఇంజనీరింగ్ సిబ్బంది దగ్గర మీ గృహ నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన మీస్థలంలో జియో ట్యాగింగ్ చేయించుకోవాలని అదేవిదంగా ఇళ్లకు కూడా జియో ట్యాగింగ్ చేసుకోవాలన్నారు. అలాగే క్యాస్ట్ ,ఇన్కమ్ ,పొజిషన్ సర్టిఫికెట్, జాబ్ కార్డ్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

## లక్ష్మీనరసింహస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ

మడకశిర టౌన్ డిసెంబర్1 ప్రభాతవార్త


లక్ష్మీనరసింహస్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించడానికి సతి సమేతంగా వెళుతున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

మడకశిర మండల పరిధిలో భక్తరపల్లి, జిల్లెడు గుంట గ్రామాలలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి శ్రీ ఆంజనేయస్వామి వార్లకు పట్టు వస్త్రాలను టీటీడీ బోర్డు మెంబర్, ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు సతీమణి ఉమాదేవి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పట్టు వస్త్రాలను సమర్పించారు. సోమవారం భక్తరపల్లి లక్ష్మీ నరసింహ స్వామి, జిల్లెడు గుంట శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు ఎనిమిదవ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు, ఈ స్వామివారి జాతరకు ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ తదితర రాష్ట్రాల నుండి భక్తులు వేల సంఖ్యలో ప్రతి సంవత్సరం రాబోతున్నారని భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యం కలిగించేలా ఏర్పాట్లను చేసామని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల స్వామి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుసతీ సమేతంగా మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమలతో కలిసి వెళ్లి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం అభిషేక కార్యక్రమం, ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితులచే ఆశీర్వాదాలు అందుకున్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటీగ వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, దేవాదాయ శాఖ అధికారులు ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు, నాయకులు, అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గీతా జయంతి ఉత్సవం

రాయదుర్గం రూరల్ డిసెంబరు 01 ప్రభాతవార్త


గోమాతకు పూజ చేస్తున్న దృశ్యం

రాయదుర్గం మండల పరిధిలోని మల్లాపురం గ్రామ శివారులో వెలసిన శ్రీ విప్ర మల్లె లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం విశ్వ మాత ఆశ్రమంలో ఏర్పాటు చేసిన హోమం మందిరంలో సోమవారం ఆలయకమిటీ గౌరవాధ్యక్షుల రామ్మూర్తి స్వామీజీ ఆధ్వర్యంలో గీతా జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నారాయణ హోమం పూర్ణాహుతి తీర్థ ప్రసాద వినియోగం భావించారు అనంతరం రామ్మూర్తి స్వామీజీ మాట్లాడుతూ ఆనాడు యుద్ధ సన్నివేశంలో శ్రీకృష్ణుడు అర్జునుడికి బోధించిన సారాంశమే గీత అన్నారు గీత సారాంశాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఆయన భక్తులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బి ఎన్ తిప్పేస్వామి ఉపాధ్యక్షులు ధర్మన్న కార్యదర్శి గురు రాఘవేంద్ర ప్రసాద్ కోశాధికారులు జివన్ నరసింహులు సత్యనారాయణ అకౌంటెంట్ వెంకటేశులు నాయకులు సదాశివరెడ్డి మంజునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సికెపల్లి యుటిఎఫ్ నూతన మండల శాఖ, అధ్యక్షులుగా పెద్ద కోట్ల సురేష్..

చెన్నేకొత్తపల్లి, డిసెంబర్, 01(ప్రభాతవార్త)


యుటిఎఫ్ మండల శాఖ నూతన కమిటీ

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ చెన్నేకొత్తపల్లి నూతన మండల శాఖ అధ్యక్షులుగా పెద్దకోట్ల సురేష్, ప్రధాన కార్యదర్శిగా వై అమర్నాథ్ రెడ్డి, గౌరవాధ్యక్షులుగా సకల చంద్రశేఖర్, జిల్లా కౌన్సిలర్ గా పి అమర్ నారాయణరెడ్డి , మండల ఉపాధ్యక్షులుగా గోపాల్ రావు,ల తో నూతన,మండల కమిటీ సోమవారం రోజున జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రా రెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు ఈ సందర్భంగా ఎన్నికైన మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెద్దకోట్ల సురేష్, వై అమర్నాథ్ రెడ్డి, సకల చంద్రశేఖర్, పిఅమర్ నారాయణరెడ్డి, గోపాలరావు తదితరులు మాట్లాడుతూ సీకేపల్లి మండలంలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల సమస్యల కొరకు కృషి చేస్తామని అదేవిధంగా ఏవైనా సమస్యలు ఉంటే మండల శాఖ దృష్టికి తేవాలని తెలియజేశారు.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి 12వ పిఆర్సి కమిటీని వేయాలని, కమిటీ నియామకం ఆలస్యమవుతే వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ 30 మధ్యంతర భృతిని ప్రకటించాలని, బకాయి పడ్డ డిఏలను మంజూరుచేయాలని, పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, ఉపాధ్యాయులందరికీ బోధనేతర పనులన్నీ రద్దుచేసి కేవలం బోధనకే పరిమితం చేయాలని డిమాండ్‌చేశారు. తమ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన జిల్లా శాఖ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇసుక స్థానిక అవసరానికి నియమ నిబంధనలు పాటించక పోతే కఠిన చర్యలు

పరిగి డిసెంబర్ 1(ప్రభాత వార్త):



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ ఐ రంగడు యాదవ్

మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ఎంపీడీఓ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇసుక రవాణా పై, జిల్లా కలెక్టర్ కు పలు వినతులు అందగ మార్గ దర్శకాలు జారీ కాగా, మండల తహసీల్దారు, ఎస్ఐ ఎంపీడీఓ, సమావేశంఏర్పాటు చెయ్యడం జరిగింది, ఇసుక రవాణా దారులు స్థానిక సచివాలయం లోని ఎస్1 ఫారం ద్వారా అనుమతులు పొందిన వెంటనే సచివాలయ ఉద్యోగులు లబ్ధిదారులకు ఎంత మేర అవసరమో గుర్తించి అనుమతి ఇవ్వడం జరుగుతుంది అలాగే రవాణా దారులు వంతెనలకు సుమారు 500 మీటర్లు దూరం మరియు రైతుల బోరు బావులకు పంట పొలాల పక్కన తరలించ రాదనీ దీని పై ఒక కానిస్టేబుల్ ని ఒక వి ర్ ఓ ని నిఘా ఉంచుతామని అదేవిదంగా వాహనం యొక్క ఫిట్ నెస్ మరియు డ్రైవర్ లైసెన్స్ తప్పకుండ ఉండ వలేనని తెలియ జేశారు ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యజమానులు సచివాలయ ఉద్యోగులు

## ఎన్టీఆర్ పెన్షన్ భరోసా మీ కుటుంబానికి పెద్ద భరోసా

**క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజు**

కనేకల్లు డిసెంబర్ 01 ప్రభాతవార్త


పెన్షన్ అందిస్తున్న క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజు

ఎన్టీఆర్ పెన్షన్ ప్రతి కుటుంబంలోనూ భరోసా అని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జ్ ఉప్పర సంఘం రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్ రాజు అన్నారు. కనేకల్ మండలం కనేకల్ క్రాస్ లో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో సోమవారం ఆనంద రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పర సంఘం రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్ రాజు మాట్లాడుతూ పెన్షన్ పథకంతో ప్రతి ఇంటిలోనూ వెలుగులు నిండాయి అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు తెలుగుదేశం పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ హరికుమార్ బూత్ ఇంచార్జ్ ప్రతాప్ శ్రీరాములు వెంకటేశులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ కాలువ వెంకటరమణ మృతి జర్నలిజానికి తీరని లోటు

మాజీ ఎంపీ తలారి రంగయ్య

కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 1 ప్రభాతవార్త


మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న రంగయ్య

పాత్రికేయ వృత్తిలో విశేష సేవలందించిన సీనియర్ జర్నలిస్ట్ కాలువ రమణ అనారోగ్యంతో మృతి చెందటం బాధాకరమని ఆయన మృతి జర్నలిజానికి తీరని లోటు అని మాజీ ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు. ఆయన మృతితో జర్నలిజం వర్గాలలో తీవ్ర విషాదం నెలకొంది. విషయం తెలిసిన వెంటనే రంగయ్య హిందూపురం లోని నివాసం వద్ద కు చేరుకొని భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జర్నలిజం రంగంలో కాలువ రమణ సేవలు మరువలేనివి. ఆయన మరణం తన మనసును తీవ్రంగా కలచి వేసిందని ఆవేదన చెందారు.

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడికి సన్మానం

డి.హిరెహాళ్ డిసెంబరు 1 ప్రభాతవార్త


బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపుని సన్మానిస్తున్న దృశ్యం

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాయదుర్గం మాజీ శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి ని మైనారిటీ నాయకుడు కాపు అభిమాని ఖాసింపీరా సోమవారం సన్మానించారు. డి.హిరెహాళ్ మండల కేంద్రం కు చెందిన మైనార్టీ నాయకుడు కాపు అభిమాని బళ్ళారి పట్టణంలోని కాపు స్వగృహంలో మైనార్టీ నాయకుడు సన్మానించారు. డి.హిరెహాళ్ మండల కేంద్రం నుండి బళ్ళారికి వెళ్లి మర్యాద పూర్వకంగా కాపును కలుసుకొని బిజెపిలో రాష్ట్ర మొత్తం పర్యటిస్తూ పార్టీ కార్యకర్తల్లో చురుగ్గా పాల్గొంటున్నందుకు గౌరవంగా ఈ సన్మానం చేసినట్లు ఆయన తెలిపారు. రాబోవు రోజుల్లో బిజెపి కార్యకలాపాల్లో పాల్గొంటూ రాష్ట్ర ప్రజలకు సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## గుంతకల్ రైల్వే వాణిజ్య అధికారిగా జి మోహన్ కృష్ణ

గుంతకల్ రైల్వే డిశంబర్ 01 ప్రభాత వార్త :


రైల్వే వాణిజ్య అధికారిగా బాధ్యతలు చేపట్టిన మోహన్ కృష్ణ

గుంటకల్ డివిజన్ వాణిజ్య విభాగ అధికారిగా జి. మోహన కృష్ణ బాధ్యతలు స్వీకరించారు. గతంలో రైల్వే రవాణా కార్యకలాపాలకు సంబంధించిన పలు కీలక పదవుల్లో పనిచేశారు. డివిజినల్ ఆపరేషన్స్ మేనేజర్ (కోచింగ్) – సికింద్రాబాద్, అసిస్టెంట్ ఆపరేషన్స్ మేనేజర్ (గూడ్స్) – గుంటూరు, అలాగే ఏరియా ఆఫీసర్ – రామగుండం పలు ప్రాంతాలలో బాధ్యతలు చేపట్టారు. ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ మోహన కృష్ణకు రైలు నిర్వహణ మరియు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌లో విశేష అనుభవంతోపాటు సామర్థ్యాన్ని పెంపొందించడం, సరుకు లోడింగ్ పనితీరును మెరుగుపరచడం, పంక్చువాలిటీని పెంపు చేయడం మరియు దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని పలు డివిజన్లలో ఆపరేషనల్ ఎక్సలెన్స్ సాధించడం వంటి అంశాల్లో ఆయన కీలక పాత్ర పోషించారు. గుంతకల్ డివిజన్ కమర్షియల్ మేనేజర్‌గా డివిజన్లోని ప్రయాణికుల సేవలు వ్యాపారం, ప్రజా సంబంధాలు, రైల్వే ఆదాయం పై దృష్టి పెడుతున్నట్లు వారు తెలిపారు. గుంటకల్ డివిజన్ అధికారులు మరియు సిబ్బంది జి. మోహన కృష్ణకు హృదయపూర్వకంగా స్వాగతించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇళ్ల వద్దకే పెన్షన్లు

అగళి డిసెంబర్1 ప్రభాతవార్త


వృద్ధురాలికి పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎంపీడీవో గంగాధర్

కూటమి ప్రభుత్వం పెన్షన్ల పంపిణీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది టెన్షన్ పంపిణీదారులతోపాటు నాయకులు సైతం పెన్షన్ దారుల ఇళ్ల వద్దకెళ్లి తెలవారని పెన్షన్లను పంపిణీ చేస్తున్నారు అందులో భాగంగా ఎంపీడీవో గంగాధర్ కసాపురం గ్రామంలో వృద్ధురాలు ఇళ్ల వద్దకెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు ఈ పెన్షన్ల పంపిణీ మండలంలో విజయవంతత అయింది ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ రేణుక కామరాజు కన్వీనర్ తిప్పేస్వామి సింగల్ ఉండో అధ్యక్షులు కుమారస్వామి నాయకులు రమేష్ శివన్న నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మ సముద్రం డిసెంబర్ 01 ప్రభాతవార్త

మండల కేంద్రంనందు ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం అనంతపురం వారి ఆదేశాల మేరకు రిడ్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వరల్డ్ ఎయిడ్స్ డే దినోత్సవం కార్యక్రమం బ్రహ్మసముద్రం హాస్పిటల్ నందు ర్యాలీగా మొదలై యన్. టి. ర్ సర్కిల్ వరకు కొనసాగింది ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ఆఫ్తాబ్ గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రభుత్వం వైద్య శాలనుండి యం టి అర్ సర్కిల్ వరకు విద్యార్థినులు మరియు సిబ్బంది పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ హెచ్ఐవి గురించి కరపత్రాలు పంచుతూ ర్యాలీ సాగింది ఆ తర్వాత యన్ టి అర్ సర్కిల్ నందు మానవహారం ఏర్పాటు చేసి హెచ్ఐవి గురించి విద్యార్థులకి తెలియజేస్తూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధి కారి అఫ్తాబ్ ల్యాబ్ టెక్నీషన్ పవన్ కుమార్ .సి హెచ్ ఓ ఎస్తేర్ రాణి సూపర్ వైఎస్సార్ రామలక్ష్మి పిఈటి మాధవి. గురుకులం అధ్యాపకుల వైద్య సిబ్బంది. రిడ్స్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

